# క్రీడలతో ఉజ్వల భవిష్యత్

- కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

ట్రోఫీని అందజేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 25 : క్రీడలతో క్రీడాకారులకు ఉజ్వళమైన భవి ష్యత్ ఉందని విద్యార్థులు విద్య తోపాటు క్రీడల్లో రాణించాలని కల్వ కుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయ ణ రెడ్డి కోరారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ఎంజేపీ బాలికల గు రుకుల పాఠశాలలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడల ముగింపు కార్యక్రమానికి ఆ యన ముఖ్య అతిథిగా హాజరుకాగా విద్యా ర్థులు ఆయనను ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ క్రీడల్లో చక్క టి స్నేహసంబంధాలు బలపడతాయన్నా రు. విద్యార్థులు క్రీడల్లో సాధన చేస్తూ ఉన్న త స్థాయికి చేరాలన్నారు. అనంతరం ఉమ్మడి జిల్లా స్థాయి స్పోర్ట్ మీట్‌లో ఓవరా ల్ చాంపియన్‌గా నిలిచిన కల్వకుర్తి ఎంజేపీ జట్టును అభినందనలు తెలిపి ట్రోఫీని అందించారు. శుక్రవారంతో ఉమ్మడి జిల్లా స్థాయిస్పోర్ట్ మీట్ ముగిసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగమణి తెలిపారు. కార్యక్రమంలో పీసీబీ మెంబర్ బాలాజీ సింగ్, అదనపు కలెక్టర్ దైవసహాయం, ఆర్ సీవో వెంక టిడ్డి, ప్రిన్సిపాల్ ఉషారాణి, చెన్న మీయ్య పాల్గొన్నారు.

# అన్నిహంగులతో స్టేడియం అభివృద్ధి

- ఎమ్మెల్యే వంశీకృష్ణ

స్టేడియాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 25 : అన్ని హంగులతో స్టేడియం అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలో మిని స్టేడి యం పరి శీలించి అధికారులకు సూచనలు తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ స్టేడి యం ఎక్కువ విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తూ అవసర మైన ఏర్పాట్లకు త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. రూ.13 కోట్లతో ఎన్టీ ఆర్ స్టేడియం, పార్కు, స్విమ్మింగ్ పూల్ ఏ ర్పాటు చేస్తున్నట్లు, రాజీవ్ ఎన్టీఆర్ స్టేడి యంగా మార్పు చేస్తున్నట్లు తెలిపారు. మా ర్కండేయ ఆలయం ఎదురుగా ఏర్పాటు చేసిన పార్కులు సుందరీకరణ స్విమ్మింగ్ పూల్ వంటి వాటిపైనే దృష్టి పెట్టామన్నా రు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీని వాసులు, ఆర్డీవో మాధవి, మున్సిపల్ కమి షనర్ శ్యాంసుందర్, అధికారులు, ప్రజా ప్రతిని ధులు పాల్గొన్నారు.

### గ్యార్వీ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 25 : పట్ట ణంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో శుక్రవా రం ముస్లిం మైనార్టీ కార్మికులు గ్యార్వీ వేడు కలను ఘనంగా నిర్వహించారు. ము స్లిం లు పట్టణంలో ఊరేగింపు నిర్వహించగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ పాల్గొని మాట్లా డారు. మత సామరస్యాన్ని పెంపొందించు టకు ఈ వేడుకలు దోహదపడుతాయన్నా రు. ఎమ్మెల్యే పూలతో కూడిన దట్టిని స మ ర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, ముస్లింలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల లేని ఇల్లు చీకటితో సమానం

- సీనియర్ సివిల్ జడ్జి సబిత

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి సబిత

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 25: చందమా మ లేని ఆకాశం ఆడ పిల్ల లేని ఇల్లు రెండూ చీకటిలాంటివేనని, ప్రతి ఇంట్లో వెన్నెల లాంటి ఆడపిల్లలు ఉండాలని సీనియర్ సి విల్ జడ్జి సబిత అన్నారు. వేధిం పులు, దా డులకు ఆడపిల్లలు భయప డొద్దని, ఏసమ స్య వచ్చినా ధైర్యంగా ఎదుర్కోవాలని సూ చించారు. శుక్రవారం ప్రపంచ బాలిక దినో త్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం లోని బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా లీ గల్ సర్వీసెల్ ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు నిర్వ హించిన కార్య క్రమానికి ఆమె ముఖ్యఅతి థిగా హాజరై ప లు విషయాలను విద్యార్థులకు తెలియ జె ప్పారు. గ్రామీణ ప్రాం తాల్లో అవగాహన అవ గా హన లోపం, పేదరి కం తదితర కార ణా ల తో చదువుకునే వయ స్సులో పనులకు పంప డం, 18 ఏండ్లు నిండ కుండానే బాల్య వివా హాలు చేయడం లాం టి ఘటనలు జరు గు తున్నాయన్నారు. నియంత్రణకు పోలీస్, మహిళా, శిశు సంక్షేమం, జిల్లా న్యాయ సే వాధికార సంస్థ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వ ర్యంలో విస్తృతంగా అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామన్నారు. బాలికలు విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను నిర్దేశిం చు కో వాలని సూచించారు. ఏవైనా సమస్యలుం టే తల్లిదండ్రులు, తమ ఉపాధ్యాయులకు ధైర్యంగా చప్పాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వరూప, ప్రధా నోపా ధ్యాయు డు భాస్కర్ డ్డి, న్యాయవాదులు మధు సూదన్‌రావు, శ్యాంప్రసా డ్రావు, రాంచం దర్, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, రాజు, పాఠ శాల మహిళా ఉపా ధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేత

అచ్చం పేట టౌన్, అక్టోబర్ 25 : అచ్చం పేట నియో జకవర్గంలోని అమ్రాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అమ్రా బాద్ ఎస్సై సయ్యద్ నిజా మొద్దీన్ శుక్రవారం బ హుమ తులు అంద జేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పోలీసుల అమ ర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్క రిం చుకొని కళాశాలలో వ్యాసరచన పోటీ లు నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రి న్సిపాల్ ప్రభువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వ్యా సరచన పోటీల్లో 25మంది విద్యార్థులు పా ల్గొన్నారని అందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో రాజేశ్వరి, హీనా, భాను గెలుపొందారని పేర్కొన్నారు. అనంతరం ఎస్సై గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ ఖాజా వసీ యెద్దీన్, కళాశాల బృందం, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుట్కా విక్రయిస్తే చర్యలు

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 26 : ప్రభు త్వం నిషేధించిన గుట్కాలను విక్ర యిచ డం చట్టరిత్యా నేరమని నిషేధించిన గుట్కా లు విక్రయిస్తే చర్యలు తప్పవని కల్వకుర్తి ఎస్సై-2 రాంచందర్‌జీ అన్నారు. శుక్రవా రం కల్వకుర్తి పట్టణంలోని ఎస్ఆర్ పాన్‌షా ప్‌లో గుట్కాలు విక్రయిస్తున్నారన్నా సమా చారంతో దాడి చేసి రూ.2వేలు విలువ గల గుట్కాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★ I, SYED KHAJA NASEERUDDIN S/o Mohammed Abdul Nayeem, R/o : 5-4-85/F/19, Mekala Banda, Tayyab Nagar, Mahabub Nagar - 509001, Changed My Name As MOHAMMED ABDUL HAKEEM
TT- MBNR

**WANTED**

★ హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 8008345353.
MBNR-NT-98842

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

# డిసెంబర్‌లోగా రోడ్డు పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ సంతోష్

వంగూరు : రోడ్డు పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

వంగూరు, అక్టోబర్ 25 : డిసెంబర్ లోగా రోడ్డు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సంతోష్ శుక్రవారం అధికారు లను ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి స్వగ్రామ వైఠ మండలంలోని కొండారె డ్డిపల్లిలో జరు గుతున్న నాలుగు లైన్ల రోడ్డు పనులను, గ్రామం శివారులో నిర్మిస్తున్న మిల్క్ సెంటర్ పనులను అధి కారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు పనులు నాణ్యతతో చేపట్టడంతో పాటు పాల కేంద్రం నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారు లకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, గ్రామాభివృద్ధి ప్రత్యేకా ధికారి రమేశ్, తాసీల్దార్ మురళీమోహన్, రోడ్ల భవనాల శాఖ డీఈ నాగమణి, ఏఈ మణిపాల్‌నాయక్ పాల్గొన్నారు.

### కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 25 : కల్వకుర్తి పట్టణం లోని రెవెన్యూ కార్యాలయంలో కలెక్టర్ సంతోష్‌కు మార్ ఆయా శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా లోని నాలుగు మున్సిపాలి టీల్లో ఇటీ వల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు సంబంధించి, అదేవిధంగా మున్సిపాలిటీ నుంచి గ్రామాలకు వెళ్లే రహదారుల మర మ్మ తులకు సంబంధించి ప్రతిపాద నలు నివేదించాలని ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్, మున్సిపల్ కమిష నర్లను ఆదేశించారు. అంతకు ముందు సీఎం స్వగ్రామం కొండారె డ్డిపల్లిలో జరు గుతున్న అభివృద్ధి పనులపై అధికారు లతో మాట్లాడారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ జీవి రమేశ్, ఆర్డీవో శ్రీను, తాసీల్దార్లు, కమిషనర్లు ఉన్నారు.

# కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

పెంట్లవెల్లిలో మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు ఈశ్వర్

అచ్చంపేటరూరల్ : నిరసన తెలుపుతున్న కార్మికులు

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 25 : తొమ్మిది నెలలుగా పెండిం గ్ లో ఉన్న వేతనాలను వెంటనే చె ల్లించాలని శుక్రవారం సీఐటీయూ కార్మిక సంఘం గ్రామ పంచాయతీ యూనియన్ ఆధ్వర్యంలో ఎంపీడీ వో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీ యూ జిల్లా సహాయ కార్యదర్శి రా ములు మాట్లాడుతూ మండలంలోని 38గ్రామ పంచా య తీల్లో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల కు టుం బాలు గడవడం కష్టంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వారంలోపు సమస్యలను పరిష్కరించకుంటే నిరవదిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. చందా పూల్ గ్రామ పంచాయ తీల్లో తొలగించిన ఇద్దరు కార్మికులను విధుల్లోకి తీసుకోవలన్నారు. అనంతరం పలు డిమాం డ్‌లతో ఎంపీడీవో మధుసూదన్‌గౌ డు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయ కులు మల్లేశ్, శంకర్ నాయక్, వేమయ్య, బాలస్వామి, కార్మికులు పాల్గొన్నారు.

### పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, అక్టోబర్ 25 : గ్రామ పంచాయతీ కార్మి కుల వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీపీ ఎం జిల్లా నాయకుడు ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు మూడు నెల లుగా వేతనాలు ఇవ్వడం లేదని సీపీఎం ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన కార్మికులతో శుక్రవారం స్థా నిక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సమావే శం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడు తూ కార్మికులకు మూడు మాసాలుగా జీతాలు ఇవ్వక పోవడంతో దీపావళి పండుగ పూట పస్తులుండే కర్మ ప ట్టిందన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ప్రమాద బీమా, పీఎఫ్ బేనిఫిట్ వస తులు కల్పించి వారిని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వ ర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, లక్ష్మి, నాయకులు బాలరాజు, కాశిం, ఈశ్వరమ్మ, రామస్వా మి, చందు, చెన్నమ్మ, పద్మ, నర్సింహ పాల్గొన్నారు.

### వ్యవసాయాధికారుల
# సూచనలు పాటించాలి

చారకొండ, అక్టోబర్ 25: ప్రస్తుత పరిస్థితులో రైతు లు సాగు చేసిన పంటకు ఆశించే తెగుళ్ల నివారణకు రై తులు వ్యవసా యాధికారుల సల హాలు, సూచనలు పా టించాలని ఏవో తనుజ అన్నారు. శుక్రవారం మండ లంలోని గోకారం, చంద్రాయన్‌పల్లి గ్రామాల్లో పర్య టించి పత్తిపంట పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక వర్షాలు కురవడం వల్ల పత్తి పంట 4-7 క్వింటాళ్ల వరకు దిగుబడి రావొచ్చని అంచనా వేసినట్లు చెప్పారు. పత్తి, వేరు శనగ పంటలకు ఆశించే తెగుళ్లపై రైతులు మందస్తుగా సస్యరక్షణ చర్యలు తీసు కోవాలని సూచించారు. ఆమె వెంట ఏఈవో మహే శ్వరి, రైతులు పాల్గొన్నారు.

# రేకుల షెడ్డుకు భూమి పూజ

కల్వకుర్తి, అక్టోబర్ 25 : మండల పరిధిలోని ఊ ర్కొండ పేట పబ్బాతి ఆంజనేయస్వామి ఆలయ ప్రాం గణంలో దాతల సహకారంతో నిర్మించనున్న రేకుల షె డ్డుకు ఆలయ నిర్మాహకులు శుక్రవారం భూమిపూజ చే శారు. రంగా రెడ్డిజిల్లా మాడు గుల మండల కేంద్రానికి చెందిన సుధాకర్ డ్డి అందజేసిన రూ.లక్ష విరాళంతో రేకుల పెడ్డును నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఆల య అర్చకులు, సిబ్బందితో కలిసి భూమి పూజ కార్య క్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్‌ల పంపిణీ

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 25 : కల్వకుర్తి మండలం మూర్చాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్ర వారం దాత రాంచంద్రారెడ్డి తన పుట్టిన రోజు సంద ర్భంగా స్పోర్ట్స్ డ్రస్‌లు, నోట్ బుక్‌లను వితరణ చేశా రు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటరమణ, నాయకు లు రాజశేఖర్, సురేందర్, పీడీ యాదయ్య గౌడ్, ఉపా ధ్యా యులు పాల్గొన్నారు.

### అవినీతి జరగలేదు..
# కావాలనే చేస్తున్నారు..!

బల్మూరు, అక్టోబర్ 25 : బల్మూరు గ్రామ పంచా య తీల్లో అవినీతి జరిగిందని కొంతమంది కావాలని ప త్రికల్లో రాయడం, గిరి జనుడు లక్ష్యంగా పెట్టుకోని త ప్పుడు సమాచారం తెలుపుతున్న వారిపై పరు వుపష్టం దావా వేస్తానని బీఆర్ఎస్ నాయకులు మాజీసర్పంచ్ శివ శంకర్, మాజీ ఉపసర్పంచ్ తిరుపతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లా డుతూ 2013 నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి రూ.3.5కోట్లు నిధులు మంజూరు అయిందన్నారు. రూ.3.5కోట్లు మొత్తం పనులు చేయకుంటే అవినీతి చే యడం జరిగిందని పూర్తి వాస్తవాలు తెలుసుకోకుండా పత్రికల్లో వార్తలు రాయడంతో గిరి జనుడిపై కావాలనే ఉద్దేశంతో ఇలా చేయడం జరు గుతుందన్నారు. ప్రతి సంవత్సరం నిధులపై ఆడిటింగ్, గ్రామసభలో తీర్మా ణాలు చేసిన తరువాతనే పనులను చేశామన్నారు. స మాచారం హక్కు చట్టం ద్వారా గతంలో దరఖాస్తు చేసుకుంటే జీపీకి సంబంధించిన అన్ని నిధులకు చెంది న సమాచారం అందజేశామన్నారు. జిల్లా ఉన్న తాధికా రులు అవినీతి జరి గిందని నివేదికలను ఇవ్వాలన్నారు. సీసీఆర్ సంస్థ అవినీతి జరి గిందని పేర్కొనడం ఏమిటి అని వారు ప్రశ్నించారు. సంస్థపైనా, పీడీఎఫ్ పత్రికపై పరు వుపష్టం దావా వేస్తామన్నారు. నిజాలు పూర్తిగా తెలుసు కొని రాయాలన్నారు. గ్రామంలో కొంతమంది రాజకీయ నాయకులు కావాలనే కక్షకట్టి రాజకీయ లబ్ధి కోసం చేయడం సబబు కాదన్నారు. అవినీతి జరి గిద ని ఆడిట్, జిల్లా అధికారులు నివేదికలను ఇచ్చి తెలిపితే దానికి నేను బాధ్యుడన్నారు.

# రోడ్డుప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 25 : కల్వకుర్తి పట్టణ సమీపంలో రఘుపతిపేట- కల్వకుర్తి ప్రధాన రహదా రిపై శుక్రవారం ఆటో, బైక్ ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి గాయాలైనాయి. కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పట్టణ సమీపం లోని రఘుపతి పేట రోడ్డులో ఆటో, బైక్ ఢీకొన్న ఘట నలో బైక్‌పైన ఉన్న యూపీకి చెందిన షాన్‌వా జ్ఖాన్, అనూ ష్రర్మ గాయాలైనాయి. వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించి వారి నుంచి ఫిర్యాదు స్వీకరించి ఆటో డ్రైవ ర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

# ముగిసిన గ్రామీణ మంచినీటి సహాయకుల శిక్షణ

తిమ్మాజిపేట : సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు

కోడేరు/తిమ్మాజిపేట, అక్టోబర్ 25 : కోడేరు మం డల కేంద్రంలోని రైతువేదిక భవనంలో ఈనెల 22వ తేదీ నుంచి కొనసా గు గ్రామీణ మంచినీటి సహాకుల శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. మూడు రోజులుగా గ్రామ పంచాయ తీల్లో విధులు నిర్వ హిస్తు న్న మంచినీటి సహాయకులకు తాగునీటి సర ఫా, పైపు లై న్ల లీకేజీ, మోటరు ఆన్‌ఆఫ్ స్వచ్‌ల విధానం, తాగు నీటి సర ఫాలో ఎదుర వుతున్న ఇబ్బం దులు వంటి విషయాలపై ఆర్‌డ బ్ల్యూఎస్ ఏఈ బాలరాజు అవగా హన కల్పించారు. అనంతరం శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన ధృవీకరణ పత్రాలను అందజేశారు. తిమ్మాజిపేటలో నాలుగు రోజులుగా కొనసా గు నీటి సహాయకుల శిక్షణ శుక్రవారంతో ముగిసింది. ఈ సంద ర్భంగా మిషన్ భగీరథ, జీపీ నీటి సరఫరాల్లో చేప ట్టా ల్సిన కార్యక్రమాలు, లీకేజీల నివారణ, కొత్త కనెక్షన్ల ఇవ్వ డం, మరమ్మ తులు చెపట్టడం వంటి అంశాల పై ఏఈ మద్దిలేటి శిక్షణ ఇచ్చారు. శిక్షణ చివరి రోజు సంద ర్భం గా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నీటి సహాయకులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్ర మంలో ఏఈ అంజద్‌అలీ, ఎంపీవో రాములు నాయ క్, నీటి సహాయకులు పాల్గొన్నారు.

### బాధ్యతగా మంచినీటి సరఫరా చేయాలి

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 25: గ్రామాల్లో వాటర్‌మెన్ లు మంచినీటి సర ఫాను బాధ్యతగా చేప ట్టాలని ఏఈ శివశంకర్ సూచించారు. నాలుగవరోజు ముగింపు సం దర్భంగా పెద్దకొత్తపల్లి రైతు వేదికలో వాటర్ మెన్‌లకు శిక్షణ ఇచ్చారు. మిషన్ భగీరథ నీటిని శుద్ధి చేసే విష యాలపై వారికి వివరించారు. భగీరథ నీరు తాగడం వల్ల ప్రజలు ఆరో గ్యకరంగా ఉంటారన్నారు. గ్రామాల్లో ఫిల్టర్ వాటర్ పేరుతో నీటిని తాగడం వల్ల కాళ్ళనొప్పు లు, అనా రోగ్యానికి గుర వుతారన్నారు. కార్యక్రమంలో టెక్నీషియన్ వేణుగోపాల్, ధర్మా డ్డి, వివిధ గ్రామాల వాటర్ మెన్‌లు ఉన్నారు.

# పోలీస్ స్పెషల్ టీమ్‌చే 105 సెల్‌ఫోన్ల రికవరీ

- బాధితులకు అందజేసిన ఎస్పీ గైక్వాడ్

నాగర్‌క ర్నూల్, అక్టోబర్ 25: హేమరపాటుగా ఉం డి సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారు కొందరైతే, జిల్లాలో ఫోన్ల దొంగతనాలకు పాల్పడిన వారి నుంచి 105 ఫో న్లను నాగర్‌కర్నూల్ పోలీసులు రికవరీ చేశారు. ఈ మే రకు శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో సెల్‌ఫోన్ల బాధి తులకు వారి ఫోన్లను తిరిగి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఏర్పాటు చేసిన విలేక రుల సమా శేంలో మాట్లాడుతూ జిల్లా ప్రజలు పోగొ ట్టుకున్న 105 సెల్‌ఫోన్లను సంబంధిత బాధితులకు అందజేశామన్నారు. ఫోన్లను రికవరీ చేసేం దుకు ప్రత్యే కంగా టీమ్‌ను ఏర్పాటు చేశామని, అదనపు ఎస్పీ సీ హెచ్ రామేశ్వర్ ఆధ్వర్యంలో ఈ టీమ్ నడిచిందని తెలి పారు. దీంతో ముఖ్యపాత్ర ఐటీకోర్ టీమ్ విక్రమ్, పో లీస్ స్టేషన్ల నుంచి ఇతర సిబ్బంది ఉన్నారని వెల్లడించా రు. బాధితులు తమ ఫోన్లను పోగొట్టుకుంటే వెంటనే పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయవచ్చని, వెంటనే ట్రేజ్ చేసి ఫోన్లను రికవరీ చేస్తామని తెలిపారు. సెల్‌ఫోన్ల రిక వ రీ కృషి చేసిన స్పెషల్ టీమ్ సభ్యులను ఎస్పీ అభి నందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# విస్తృతంగా ఎక్సైజ్ దాడులు

- 600 కిలోల నల్లబెల్లం స్వాధీనం
- ఐదుగురిపై కేసులు నమోదు

స్వాధీనం చేసుకున్న నల్లబెల్లంతో ఎక్సైజ్ పోలీసులు

కల్వకుర్తి, అక్టోబర్ 25 : కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గురువారం రాత్రి నుంచి ఎక్సైజ్ పోలీసులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. 600 కిలోల నల్ల బెల్లాన్ని, రెండు బైకులను స్వాధీనం చేసు కొని ఐదుగు రిపై కేసులు నమోదు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ శారద ఆధ్వర్యంలో రూట్‌బా చ్‌లో భాగంగా వంగూర్ మండలం కోనేటిపూర్ గేట్ వద్ద టీవీఎస్ ఎక్స్‌ఎల్‌పై తరలిస్తున్న పది లీటర్ల సారాను స్వాధీనం చేసు కొని ఓ వ్యక్తిని అరెస్ట్ చేశారు. అదేవిధంగా కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంక టిడ్డి ఆధ్వర్యంలో కిష్టంపల్లి వద్ద రూట్‌వాచ్ నిర్వహిస్తుండగా గ్లామర్ బైక్‌పై తరలిస్తున్న 12 లీటర్ల నారాను స్వాధీనం చేసు కొని ఒకరిని అరెస్ట్ చేశారు. డీ టీఎఫ్, కల్వకుర్తి సీఐ ఆధ్వర్యంలో ఊర్కొండ మండ లం ఠాగూర్ తండా, అమ్మపల్లి తండా, రామిరెడ్డిపల్లి గ్రామాల్లో దాడులు నిర్వహించి 400 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. పది లీటర్ల సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్, కల్వ కుర్తి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన రూట్‌వా చ్‌లో భాగంగా 600 కిలోల నల్లబెల్లం, 20 లీటర్ల సా రా స్వాధీనం చేసు కొని, 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశామని సీఐ వెంకట్‌రెడ్డి వెల్లడించారు. ఇం దుకు సంబం ధించి ఇద్దరిపై కేసులు నమోదు చేశామని సీఐ వివరించారు. దాడుల్లో సీఐలు బాలకృష్ణారెడ్డి, వెంక ట్రేశ్వర్‌రెడ్డి, శారద, ఎస్సైలు సృజన్, అరుణ, ఎక్సై జ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రంగాపూర్‌లో పట్టపగలు చోరీ

వంగూరు, అక్టోబర్ 25 : మండలంలోని రంగా పూర్‌లో ఓ ఇంట్లో చోరీ ఘటన శుక్రవారం చోటు చేసుకున్నది. ఎస్సై మహేందర్ కథనం మేరకు రంగా పూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి తన భార్యతో కలిసి శుక్రవారం ఉదయం 10 గంటలకు తన అత్త గారి గ్రామమైన మిట్టసద గోడుకు వెళ్లాడు. తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు ఇంటికి వచ్చి చూసే సరికి ఇంటి తాళం తీసి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరు వాలోని 2 తులాల బంగారం, కిలో వెండి చోరీకి గురైంది. శ్రీనివా సరెడ్డి వెంటనే పోలీసులకు సమా చారం ఇవ్వడంతో పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# గోదాములో తనిఖీలు

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 25 : మండల కేంద్రంలోని రేషన్ గోదాంను అదనపు కలెక్టర్ సీతారామారావు శు క్రవారం తనిఖీ చేశారు. గ్రామాల్లో డీలర్లు కార్డుదారు లకు ప్రతినెలా సక్రమంగా బియ్యాన్ని సరఫరా చేయా లని సూచించారు. దళారులు రేషన్ బియ్యాన్ని కొను గోలు చేసి మిల్లులకు చేర శ్తున్నారని, అట్టి వారిపై చ ర్యలు తీసుకుం టాకున్నారు. ప్రతినెలా సర ఫా అవు తున్న బియ్యం వివరాలను తాసీల్దార్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ప్రతినెల దుకా ణాలను తనిఖీ చేస్తారని, తేడాలు కని పి స్తే ఆ షాపులను తొలగిస్తామన్నారు. ఆయన వెంట ఆర్డీ వో యాదగిరి, తాసీల్దార్ జేకే మోహన్ ఉన్నారు.

# వాల్మీకి సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

వంగూరు, అక్టోబర్ 25 : మండలంలోని వెలుమ లపల్లిలో శుక్రవారం వాల్మీకి సంఘం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఆ సంఘం గ్రామ కమిటీ నూతన అధ్య క్షుడిగా రాజు, ఉపా ధ్య క్షుడిగా శశాం క్తో పాటు ఆరు గురిని సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకిలను ఎస్టీ జాబి తాలో చేర్చే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్ర మంలో వాల్మీకులు పాల్గొన్నారు.

# టూరిజం డెవలప్‌మెంట్ దిశగా అడుగులు

- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- సోమశిల-శ్రీశైలం లాంచీ ట్రయల్‌రన్